శ్రీశైల మల్లన్న సన్నిధిలో అలంపూర్ ఎమ్మెల్యే

శ్రీశైలం ఆలయంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్, ఫిబ్రవరి 28 : శక్తిపీఠాల్లో ఒకటైన శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జునస్వామిని బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు దర్శించుకున్నారు. ఆయనకు అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలుకగా ఆయన అమ్మవారికి, మల్లన్నస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట జోగుళాంబ ఆలయ పాలక మండలి మాజీ చైర్మన్ కొట్టం బాలకృష్ణారెడ్డి, మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్లూరు గోపాల్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎస్ఎల్‌బీసీ బాధిత కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలి

- రాష్ట్ర సీపీఎం కార్యదర్శి జాన్‌వెస్లీ

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

వనపర్తి, ఫిబ్రవరి 28(నమస్తే తెలంగాణ) : ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని. ప్రమాదంలో చిక్కుకున్న వారి కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం సీపీఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించిన అనంతరం జాన్‌వెస్లీ విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనులు చేపట్టే ముందు పరిశీలనతోపాటు పర్యవేక్షణ చేసి ప నులు చేపడితే ఇలా ప్రమాదం జరిగేది కాదన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత చేసిన ప్రయత్నాలన్ని నామమాత్రంగానే జరిగాయని వాస్తవాలు కండ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనపై సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమా దం జరిగిన వెంటనే కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించలేదని, సాంకేతిక సహకారం అందించకుండా తూతూ మంత్రంగా చర్యలు చేపట్టడం వల్ల ప్రమాదంలో చిక్కుకున్న వారిని బయటకు తీసుకురాలేక పోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు నిధుల కేటాయింపులు లేవని జాన్‌వెస్లీ విమర్శించారు. కనీసం వచ్చే బడ్జెట్‌లోనైనా నిధులు కేటాయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పెరుగుతున్నాయని, మహిళలకు రూ.2500 వేలు, నిరుద్యోగ భృతి, ఉపాధికూలీలకు రూ.12 వేలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. అనంతరం సీపీఎం కార్యదర్శి పుట్టా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సీపీఎం పోరాటాన్ని తీవ్రతరం చేస్తుందన్నారు. రైతులు, నిరుపేదలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిరుపేదలు ఇండ్ల పట్టాలు పొందినా ప్రయోజనం లేదని, ఇలాంటి బాధితులు జిల్లాలో వేలాదిగా ఉన్నారన్నారు. వీరందరికీ న్యాయం జరిగేలా సీపీఎం ఉద్యమ కార్యాచరణ తీసుకుంటుందని ఆంజనేయులు వెల్లడించారు. సమావేశంలో సీనియర్ నాయకులు ఎండీ జబ్బార్, బాల్‌రెడ్డి, రాజు తదితరులున్నారు.

సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గం..

అంతకు ముందు బాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో జాన్‌వెస్లీ మాట్లా డుతూ సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గమన్నారు. పెట్టుబడిదారి విధానానికి విసిగిపోయి ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారి విధానంలో అనేక సంక్షోభాలు ఏర్పడి సమానత్వం కోసం పోరాడే ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారని జాన్‌వెస్లీ పేర్కొన్నారు.ప్రజలంతా కమ్యూనిస్టులు నిర్వహిస్తున్న ప్రజా పోరాటాల్లో భాగస్వాములు కావాలని జాన్ వెస్లీ పిలుపునిచ్చారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

అమరచింత, ఫిబ్రవరి 28: సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ గౌస్ డిమాండ్ చేశారు. శుక్రవారం అమరచింత ఎంపీడీవో కార్యాలయంలో, జెడ్పీ పాఠశాల ఆవరణలో ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు చేయాలని వచ్చే నెల రెండో తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద చేపడుతున్న ఉద్యోగుల ఆందోళన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆందోళనకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఎంపీడీవో శ్రీనివాసులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీవో నర్సింహయ్య, ఉద్యోగులు లక్ష్మయ్య, రామాంజనేయులు, దేవన్న, యాదయ్య తదితరులు ఉన్నారు.

అక్రమ నిర్మాణాన్ని తొలగించాలి

అమరచింత, ఫిబ్రవరి 28: ఆత్మకూర్ మున్సిపాలిటీపరిధిలోని బాబానగర్‌లో బంగారు శ్రీనివాసులు రోడ్డును కబ్జా చేసి నిర్మిస్తున్న కాంపౌండ్‌ను తొలగించి ఆయనపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సీపీఐ ఆధ్వర్యంలో ఆత్మకూర్ తాసీల్దార్ షేక్‌చాంద్‌పాషాకు నాయకులు వినతిపత్రం అందజేశారు. అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని రెండు రోజుల నుంచి తాసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని, కనీసం మీరైనా విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని తాసీల్దార్‌కు ఇచ్చిన వినతపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు విజయరాములు, శ్రీహరి, అబ్రహం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

SRI VANI DEGREE COLLEGE
Vengal Rao Colony, Wanaparthy, Ph: 9705468638.
(Affiliated to Palamuru University)College Code :3052
WANTED LECTURERS
Application are invited from the qualified candidates for the following
Subjects: **Telugu, English, Botany, Zoology, Chemistry, Physics, Mathematics, Computer Science, Commerce, Computers,Statistics.**
Qualification : P.G. in the concerned subject with minimum 55% of marks from any recognised University. Candidates may send their Biodata with Xerox Copies of Certificates on or before 06-03-2025, they will be called for demonstration followed by an interview.
Sd/- Principal / Correspondent

ESTD : 1993 **WCCM DEGREE COLLEGE**
H.No :37-2/3 And 37-1,37-2,Near Sri Venkateshwara Swamy Temple Vallabhnagar
Wanaparthy, Ph: 9396810730,9885709149.
(Affiliated to Palamuru University)College Code :3065
WANTED LECTURERS
Application are invited from the qualified candidates for the following
Subjects: **English, Telugu, Mathematics,Physics, Chemistry,Botany, Zoology, Computer Science, Statistics, Electronics, Commerce, History, Political Science, Economics and Bachelor of Business Administration**
Qualification : P.G. in the concerned subject with minimum 55% of marks from any recognised University. Candidates may send their Biodata with Xerox Copies of Certificates on or before 06-03-2025, they will be called for demonstration followed by an interview.
Sd/- Principal / Correspondent

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I SYED GHOUSUDDIN S/O SYED JAMALUDDIN 5-7-85 old Palamoor Near Dist Jail Mahabubnagar Town & Dist. my old name is **SYED GOWSUDDIN** I have Changed My Name as **SYED GHOUSUDDIN**

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచింపబడినది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

గద్వాలటౌన్, ఫిబ్రవరి 28 : మార్చి 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం పదో తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 40పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా 7,717మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షలు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, రూట్ ఆఫీసర్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, సిట్టింగ్‌స్క్వాడ్స్‌లను ఏర్పాటు చేశామన్నారు. పేపర్ల తరలింపులో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పారిశుధ్యం లోపించకుండా మున్సిపల్, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్‌ను అమలు చేయాలన్నారు. జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు. విద్యార్థులు నిర్ణీత సమయానికి కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఫస్ట్‌ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తగిన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం తగదన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు, ఆర్డీవో శ్రీనివాసరావు, డీఈవో అబ్దుల్‌గని, డిప్యూటి జెడ్పీ సీఈవో నాగేంద్రం, ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సిద్ధప్ప, విద్యుత్ శాఖ ఈఈ, మున్సిపల్ కమిషనర్, ఆర్టీవో, ఆర్టీసీ, పోలీస్, పోస్టాఫీస్ శాఖల అధికారులు పాల్గొ తదితరులు న్నారు.

పీఎం ఇంటర్న్ షిప్ పథకం ప్రారంభం

ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం రెండో దశ ప్రారంభమైనట్లు కలెక్టర్ సంతోష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు 21నుంచి 24 ఏండ్ల వయస్సు ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు. కుటుంబంలో ఎవరికి కూడా ప్రభుత్వ ఉద్యోగం ఉండకూడదని తెలిపారు. పదో తరగతి, ఇం టర్, డిగ్రీ, ఐటీఐ, పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తయి, కుటుంబ ఆదాయం ఎనిమిది లక్షల లోపు ఉండాలని సూచించారు. 12నెలల పాటు ఇంటర్న్ షిప్ కాలవ్యవధిలో కనీసం ఆరు నెలలు ఉద్యోగ శిక్షణ ఉంటుందన్నారు. ప్రభుత్వ పోర్టల్‌లో మార్చి 1నుంచి 11వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి.

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సూచించారు. మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షల ఏర్పాట్లపై కలెక్టర్లు, ఎస్పీలతో సీఎస్ శుక్రవారం సాయంత్రం వీసీ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూడాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఎలాంటి పొరపాట్లు, మాస్ కాపీంగ్ తావుఇవ్వవొద్దని చెప్పారు.144 సెక్షన్‌ను అమలు చేయాలన్నారు. సమావేశంలో కలెక్టర్ సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ఇంటర్ నోడల్ అధికారి హృదయరాజు పాల్గొన్నారు.

అనుమానాదస్పద స్థితిలో చిన్నారి మృతి

మల్దకల్, ఫిబ్రవరి 28 : అనుమానాదస్పద స్థితిలో చిన్నారి మృతిచెందిన ఘటన మండలంలోని మద్దెలబండ గ్రామంలో చోటుచేసుకున్నది. ఎస్సై నందికర్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన నరేశ్, పవిత్రలు తమ కూతురు దర్శిణి(13నెలలు)ని నానమ్మ వద్ద వదిలి గురువారం కూలీ పనులకు వెళ్లారు. కాగా మధ్యాహ్నం సమయంలో నానమ్మ చిన్నారికి ఆహారం తినిపించి నిద్ర పుచ్చింది. అయితే తల్లిదండ్రులు సాయంత్రం ఇంటికి వచ్చి పాపను లేపగా అప్పటికే పాప అపస్మారక స్థితిలో కదలలేకుండా ఉండటంతో గద్వాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ డాక్టర్లు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృత దేహానికి పోస్టుమార్టం నిర్వహించి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. నరేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

- ఒకే నెలలో తల్లిదండ్రులు మృతి
- ఒంటరిగా మిగిలిన పిల్లలు

మల్దకల్, ఫిబ్రవరి 28 : అనారోగ్యంతో తల్లి నెల కిందట మృతిచెందగా, పురుగుల మందు తాగి తండ్రి మృతిచెందడంతో ముగ్గురు పిల్లలు ఒంటరి వారు అయ్యారు. మండలంలోని చర్ల గార్లపాడు గ్రామంలో కుమ్మరి వీరేశ్ (26) అనే వ్యక్తి పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటన చేసుకున్నది. గ్రామానికి చెందిన కుమ్మరి వీరేశ్ భార్య గత నెల కిందట అనారోగ్యంతో మృతి చెందింది. అప్పటి నుంచి వీరేశ్ కొంత కలత ఉన్నాడని, భార్య మృతిని తట్టుకోలేక గురువారం తన ఇంట్లో గడ్డి మందు తాగాడన్నారు. స్థానికులు గుర్తించి వెంటనే గద్వాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడన్నారు. మృతుడికి ఇద్దరు కుమారులు, కుమార్తే ఉన్నారు. తమ్ముడు దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నందికర్ తెలిపారు. కర్నూల్‌లో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. కాగా తల్లిదండ్రులు మృతిచెందడంతో ముగ్గురు పిల్లలు అనాథలు మిగిలిపోయారు. చిన్నారుల రోధనలు గ్రామంలో ప్రతి ఒక్కరిని కలిచివేసింది.

అనాథ పిల్లలకు ఆర్థిక సాయం

చిన్నారులకు నగదు అందజేస్తున్న ఆర్ఎంపీ మిత్ర బృందం

మల్దకల్, ఫిబ్రవరి 28 : మండలంలో చర్ల గార్లపాడు గ్రామంలో వీరేశ్, అతని భార్య భారతి మృతి చెందడంతో వారి ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారు. విషయం తెలుసుకున్న ఆర్ఎంపీ వీరేశ్ అతని మిత్ర బృందం శుక్రవారం రాత్రి గ్రామానికి చేరుకొని చిన్నారుల తండ్రి అంత్యక్రియలకు గానూ రూ.24, 500లు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా వీరేశ్ మాట్లాడుతూ ఆ కుటుంబానికి సమాజంలో గల ప్రతిఒక్కరూ సాయం చేసి వారిని అన్ని విధాలుగా ఆదుకునేందుకు గానూ కృషి చేయాలని కోరారు.

మహిళ పై కోతులు దాడి

పాన్‌గల్, ఫిబ్రవరి 28 : మండలకేంద్రానికి చెందిన తప్పెట శాంతమ్మపై కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపర్చాయి. గ్రామస్తులు కథనం ప్రకారం.. శుక్రవారం శాంతమ్మ ఉపాధిపనులు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో పది కోతులు ఆమెపై దాడికి పాల్పడ్డాయి. దీంతో ఆమె తల, చేతులకు తీవ్ర గాయాలు కాగా జిల్లా కేంద్రంలోని ఏరియా దవాఖానకు తరలించారు. గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా ఉందని గ్రామస్తులు వాపోతున్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

గోపాల్‌పేట, ఫిబ్రవరి 28 : ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలకేంద్రంలో చోటు చేసుకున్నది. హెడ్ కానిస్టేబుల్ దామోదర్‌రెడ్డి కథనం మేరకు..మండల కేంద్రానికి చెందిన కొంకలి మల్లయ్య (40) వ్యవసాయ కూలీ. ఇతడికి ఇద్దరు భార్యలు, నలుగురు పిల్లలు ఉన్నారు. ఇదిలా ఉండగా కొంత కాలంగా కుటుంబ సమస్యలు, అప్పుల బాధ తోడవడంతో అతడు మానసిక వేదనకు గురై జీవితం మీద విరక్తి చెంది శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తమ్ముడు శివ కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. భార్య కొంకలి అరుణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని వనపర్తి ప్రభుత్వ దవాఖానలో పోస్టుమార్టం చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

బ్రహ్మంగారి ఆలయంలో చోరీ

వడ్డేపల్లి, ఫిబ్రవరి 28 : మున్సిపాలిటీ పరిధిలోని పైపాడులోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి చోరికి పాల్పడ్డారు. గుడిలో రూ.25 వేలు విలువ చేస్తే మైక్ సెట్‌ను ఎత్తుకెళ్లారు. శుక్రవారం ఆలయానికి వెళ్లిన పూజారి గుర్తించి గ్రామస్తులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తిచేయాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 28 : ఈ నెల 5నుంచి 25వ తేదీ వరకు జరుగనున్న ఇంటర్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణపై వీసీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 25 కేంద్రాలు ఏర్పాటు చేయగా 12,150 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని, ఇందులో ఫస్టియర్ విద్యార్థులు 6,457 మంది ఉండగా, సెకండియర్ విద్యార్థులు 5,693 మంది ఉన్నారన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎస్ శాంతికుమారి కలెక్టర్లను ఆదేశించినట్లు ఆయన చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో ఎవరూ మొబైల్ ఫోన్లను లోపలికి తీసుకెళ్లరాదని చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లను మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలను శుభ్రంగా ఉంచడంతో పాటు తాగునీటి, మౌలిక వసతులను కల్పించాలని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జెడ్పీ సీఈవో యాదయ్య, జిల్లా ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య ఉన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 28 : సీఎం రేవంత్‌రెడ్డి వనపర్తి జిల్లా పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మార్చి 2న సీఎం జిల్లా పర్యటనను దృష్టిలో ఉంచుకొని శుక్రవారం ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , జెడ్పీ సీఈవో యాదయ్య, డీఎస్పీ వెంకటేశ్వరరావు , ఇతర అధికారులతో కలిసి కేడీఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. బహిరంగ సభకు వచ్చే అతి ప్రముఖులు, రాష్ట్రస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు అవసరమైన వసతులు పకడ్బందీగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆయా శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

ప్రశాంత వాతావరణంలో రంజాన్ నిర్వహించుకోవాలి

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాలటౌన్, ఫిబ్రవరి 28 : ప్రశాంతవాతావరణంలో రంజాన్ మాసాన్ని నిర్వహించుకోవాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ కోరారు. అందుకు తగిన ఏర్పాట్లను అధికారులు చేపట్టాలని సూచించారు. కలెక్టరేట్‌లో రంజాన్ మాసంపై ముస్లిం మత పెద్దలు, అధికారులతో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 2నుంచి ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతి మసీదు, ఈద్గాల వద్ద తాగునీరు, విద్యుత్ సమస్య తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లోని ప్రార్థన మందిరాల వద్ద పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. రంజాన్ పర్వదినాన్న ప్రార్థన స్థలాల్లో మెడికల్ సదుపాయాలు కల్పించాలన్నారు. శాంతి భద్రతలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు సూచించారు. రంజాన్ మాసాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం మత పెద్దలకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఆర్డీవో శ్రీనివాసరావు, గద్వాల తాసీల్దారు మల్లికార్జున్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రమేశ్‌బాబు, ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సిద్ధప్ప, విద్యుత్ శాఖ ఈఈ రమేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మిరపపంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

సాతర్లలో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు

ఇటిక్యాల, ఫిబ్రవరి 28 : రైతులు తాము సాగుచేసిన పంటల్లో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం శాస్త్రవేత్తలు సునీత, వెంకట్‌రెడ్డి సూచించారు. మండలంలోని సాతర్ల గ్రామంలో శుక్రవారం మిరపపంట సాగులో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియానాయక్, జిల్లా ఉద్యానశాఖ అధికారి అక్బర్, మండల వ్యవసాయాధికారి రవికుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకట్ నారాయణ తదతరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేద్దాం

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి మిథున్ తేజ

అలంపూర్, ఫిబ్రవరి 28 : మార్చి 8న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసి, ఎక్కువ కేసులు పరిష్కరించేలా కృషి చేయాలని అలంపూర్ సివిల్ కోర్టు జడ్జి మిథున్ తేజ సూచించారు. శుక్రవారం అలంపూర్ కోర్టులో వివిధ మండలాల ఎస్సైలు, లాయర్లతో సమావేశం నిర్వహించి లోక్ అదాలత్ ఉద్దేశం, అధికారులు, కక్షి దారులకు కలిగే ప్రయోజనాలు వివరించారు. వివిధ కేసుల్లో కక్షిదారులకు కౌన్సెలింగ్ ఇచ్చి ఎక్కువ కేసులు పరిష్కారమయ్యే విధంగా చూడాలని కోరారు.

సీఎంను అడ్డుకుంటాం

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 28 : విద్యార్థుల గోస పట్టని సీఎం ఏముఖం పెట్టుకొని వనపర్తికి వస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో సీఎంను అడ్డుకుంటామని టీజీవీపీ (తెలంగాణ విద్యార్థి పరిషత్) జిల్లా అధ్యక్షుడు వంశీయాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్నటువంటి రూ.5,800కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి 14నెలలు పూర్తయిన మద్యానికి మంత్రిని నియమించిన ఈ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ, గురుకుల హాస్టల్‌లో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్న స్పందించక పోవడం సిగ్గుచేటన్నారు. వనపర్తి జిల్లాలో ఆరుగురు వి ద్యార్థులను ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు విడుదల చేయకుండా వనపర్తికి ఏ ముఖం పెట్టుకొని వస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు శివ, కార్యదర్శి దేవిప్రసాద్, శ్రీమన్, బబ్లు, మని, శివ పాల్గొన్నారు.

గెజిటెడ్ సంతకం ఖరీదు రూ.500

అయిజ, ఫిబ్రవరి 28 : గెజిటెడ్ సంతకం కోసం వెళ్లిన వారి నుంచి రూ.500 తీసుకొని సంతకం చేయిస్తున్నారని పలువురు ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని పీహెచ్ సీకి చేరుకుని గెజిటెడ్ సంతకం కోసం రూ.500 తీసుకుంటున్న విషయంపై డాక్టర్ విష్ణుతో గ్రామస్తులు వాగ్వివాదానికి దిగారు. పేదలు ధ్రువీకరణ పత్రాల కోసం గెజిటెడ్ సంతకం అవసరం అయితే అందుబాటులో డాక్టర్ ఉంటాడని తెలిసి సంతకం కోసం పీహెచ్‌సీకి వస్తే రూ. 500 తీసుకుని సంతకాలు పెడుతారా అని డాక్టర్‌ను ప్రశ్నించారు. రూ.500 అటెండర్‌కిస్తేనే డాక్టర్లు సంతకాలు పెడుతున్నారని డాక్టర్‌ను వారు ప్రశ్నించారు. అయితే అటెండర్ రూ.500 తీసుకుంటున్న విషయం తెలియదని, ఈ విషయమై విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని డాక్టర్ హామీ ఇచ్చారు.

అంబేద్